# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 374 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.21.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజిక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## పోడు భూముల్లో సిరుల పంటలు

పోడు భూములను వ్యవసాయ యోగ్యంగా మార్చడమే లక్ష్యం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 20**

12,500 కోట్లతో ఇంద్ర సౌర గిరి జన వికాస పథకం పోడు భూముల అభివృద్ధి, బోర్ల తవ్వకం, సోలార్ పంపుసెట్ల ఏర్పాటు. తొలి ఏడాది 600 కోట్ల ఖర్చు చేయున్న ప్రభుత్వం డాక్టర్ దనసరి సీతక్క (పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి)

## నల్లమల్ల అడవుల్లో గర్జించిన శివంగి సీతక్క.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 20**

సామాజిక సంగర్షనతో సమరాన్ని జయించి గూడెంలో తూర్పు దిక్కున ఉదయించిన చుక్కగా వెలుగుతుంది మా సీతక్క. విప్లవ బావ సారూప్యతతో మొదలైన ఆమె ప్రస్తానం, రక్కసి మూకల మెడలు వంచి నేడు మంత్రి హోదాలో నగర్ కర్నూలు జిల్లా నల్ల మల్ల ప్రాంతంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.... నల్లమల్ల కష్టాలను కన్నీళ్లను తుడిచే నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ అన్నారు.సమాజానికి, అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. వెనుకబడిన వర్గాలు అభివృద్ధి చెందాలంటే వారికి ప్రత్యేక చట్టాలు ఉండాలి, అందుకే గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విభాగం ఉ ఒడాలని నాటి ప్రధాని నెహ్రూ గారు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆదిమ జాతుల కోసం ప్రత్యేక చట్టాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గిరిజనుల అభివృద్ధి కోసం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసి ఆదివాసీల భూ హక్కుల పరిరక్షణ కోసం సంరక్షణ చట్టాలు తెచ్చారులన్నారు. ఎస్టీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పాలకులు ఎంతో కృషి చేశారు, కానీ గత పది సంవత్సరాల కాలంలో ఐటీడీఏలను టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఐటీడీఏ లను నిర్వీర్యం చేసి గిరిజన చట్టాలకు తూట్లు పొడిచి, గిరిజన భూములను కబ్జా చేశారన్నారు. కబ్జా కూరల నుంచి చెంచు భూములను విడిపించి వారికి భూములను అప్ప గిస్తున్నాము. కాంగ్రెస్ పంచిన పోడు భూములు బీడు భూములుగా మిగిలిపోవద్దని సంకల్పంతో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకాన్ని తీసుకొచ్చాం. గిరిజన భూములను సాగులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్న సీఎం, డిప్యూటీ సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఒకప్పుడు ఐటీడీఏ చేతుల్లో 29 శాఖలు ఉండేవి, 29 శాఖలకు నోడల్ సంస్థగా ఐటీడీఏలు పనిచేసేవి. కానీ. కెసిఆర్ సర్కార్ ఐటీడీఏ పరిధి ని కుదించి అన్యాయం చేసిందనీ విరుచుకుపడ్డారు. అందుకే ఐటీడీఏలను




బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మన్ననూరు ఐటీడీఏను పూర్తిస్థాయి ఐటిడిఏ గా మార్చాలన్నారు. ఇందిరా గిరిజన వికాసంతో ఉత్పత్తి పెరగడంతో పాటు స్థానికులకు ఉపాధి లభిస్తోంది. 15 ఏళ్ల నుంచి 65 ఏళ్ల వరకు మహిళలు మహిళా సంఘాల్లో చేరండి, ప్రభుత్వం ఇచ్చే వడ్డీ లేని రుణాలు పేదలు గిరిజనులకు ఆసరుగా ఉంటాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మహిళా సంఘాల ద్వారా లబ్ధిదారులకు రుణ సౌకర్యం కల్పిస్తాం. అలాగే వెనుకబడ్డ ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారుల దోపిడీ అత్యధికంగా ఉంది. ఆ దోపిడీ నిర్మూలించేందుకు పేదరిక నిర్మల సంస్థ పనిచేస్తుంది. 65 లక్షల మంది మహిళలను సైన్యంగా మార్చి సెర్ప్ పేదరిక నిర్మల కోసం కృషి చేస్తోందనీ పేర్కొన్నారు. సోలార్ పంపుసెట్లతోపాటు వాగులు వంకల మీద చిన్నచిన్న చెక్ డ్యాంల ను నిర్మించి గిరి పుత్రులకు అండగా ఉంటామన్నారు. గిరిజన ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి కి బాటలు వేసి ఇతర ప్రాంతాల కు దీటుగా తీర్చిదిద్దుతామని అన్నారు


## గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ఆరుగురు ఉన్నతాధికారులతో కమిటీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 20**

ఈ నెల 18న చార్మినార్ పరిసర ప్రాంతాల్లోని గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదం ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆరుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ఫైర్ డీజీ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, టీఎస్. ఎస్ పి డి సి ఎల్ సీఎండీ ముషారఫ్‌లతో కమిటీ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగు ప్రతిపాదనలతో సూచనలు చేయనున్న కమిటీ కమిటీ నివేదిక సమర్పించిన అనంతరం సీఎం, డిప్యూటీ సీఎం, ఉన్నతాధికారుల సమక్షంలో సమీక్ష.

## సైనికుల యూనిఫామ్లో ఉగ్రవాదుల సంచారం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 20**

భారత సైనికుల దుస్తులను ధరించి పహల్గామ్ అమాయక ప్రజలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. అయితే పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కూడా అదే పంథాను ఉగ్రవాదులు అనుసరిస్తున్నారు. దీంతో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య తేడాను గుర్తించలేక జమ్మూకశ్మీర్లో స్థానికులు అయోమయానికి గురవుతున్నారు. ఈ క్రమంలో సైనికుల దుస్తులను పోలిన యూనిఫామ్లు విక్రయించకూడదని దేశంలోని పలు రాష్ట్రాల్లో ఆంక్షలు విధించారు.

## హనుమాన్ జయంతికి కొండగట్టు ముస్తాబు

**కొండగట్టు జగిత్యాల నివాస్ న్యూస్**

మే 20 నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు సుమారు 3 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేసిన ఆఫీసర్లు కొండగట్టు జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న పెద్ద జయంతి వేడుకలకు ఆలయం ముస్తాబైంది. నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ వేడుకలకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు మూడు లక్షల మంది హనుమాన్ దీక్షాదారులు, భక్తులు రానున్నారని ఆఫీసర్లు అంచనా వేశారు. ఇందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**యాగశాల శుద్ధితో ఉత్సవాలు ప్రారంభం**

హనుమంతుడు జన్మించిన పూర్వాభాద్ర నక్షత్రం ప్రకారం ప్రతి సంవత్సరం కొండగట్టులో జయంతి వేడుకలు నిర్వహిస్తుంటారు. మంగళవారం ఉదయం యాగశాల శుద్ధి చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. భద్రాచలం శ్రీరాముడి ఆలయం నుంచి కొండగట్టుకు పట్టువస్త్రాలు తీసుకురావడంతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. మొదటి రోజున అఖండ దీపారాధన, రక్షాబంధనము, రుత్విక్‌వరణం, దేవతాహ్వానం, అగ్ని ప్రతిష్ఠ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

రెండో రోజైన బుధవారం హోమం, నవగ్రహ ఆరాధన, సుందరకాండ పారాయణం, ప్రత్యేక అభిషేకాలు, సహస్రనామార్చన, మహా నివేదన, మంత్రపుష్పం నిర్వహించనున్నారు. చివరి రోజైన గురువారం తిరుమంజనం, ద్రవిడ ప్రబంధ పారాయణం, శ్రీ స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్ర నాగవల్లి అర్చన, తులసి అర్చన హోమం నిర్వహిస్తారు. ఈ రోజుతో ఉత్సవాలు ముగియనున్నాయి.

**రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు**

మూడు రోజుల పాటు జరిగే జయంతి హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలకు సుమారుగా మూడు లక్షల మంది భక్తులు హాజరుకానున్నట్లు ఆఫీసర్లు అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున చలువ పందిళ్లు వేయడంతో పాటు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఆలయ సమీపంలోని వై జంక్షన్ నుంచి తొలిసారిగా సీలింగ్ టెంట్లు వేశారు. గుట్టపైన కోనేరులోకి, ఇతర అవసరాలకు 50 లక్షల



లీటర్ల నీటిని అందుబాటులో ఉంచేలా మిషన్ భగీరథ ఆఫీసర్లు చర్యలు చేపట్టారు.

కొండగట్టుపైకి వచ్చే భక్తుల కోసం మూడు రోజుల పాటు ఉచితంగా ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. భక్తులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా 30 చలివేంద్రాలు, అత్యవసర చికిత్స అందించేందుకు 24 గంటలు నడిచేలా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. పంచాయతీ, రెవెన్యూ, హెల్త్, మిషన్‌భగీరథ, ఆర్టీసీ, ఫైర్, పోలీస్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ల ఆఫీసర్లు మూడు రోజుల పాటు గుట్టపైనే అందుబాటులో ఉండేలా కార్యాచరణ రూపొందించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 900 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించడంతో పాటు 110 సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేశారు.

**ఆర్జిత సేవలు రద్దు**

కొండగట్టు ఆలయంలో ప్రతిరోజు నిర్వహించే ఆర్జిత, వాహన పూజలను హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా రద్దు చేస్తున్నట్లు ఆఫీసర్లు తెలిపారు. మంగళవారం నుంచి గురువారం వరకు ఈ సేవలు అందుబాటులో ఉండవన్నారు. మూడు రోజుల పాటు 24 గంటలూ ఆలయాన్ని తెరిచే ఉంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తామని చెప్పారు.

**సిద్ధంగా 4.5 లక్షల లడ్డూలు**

హనుమాన్ పెద్ద జయంతి వేడుకలు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారని అంచనా వేసిన ఆఫీసర్లు అందుకు తగ్గట్లుగా ప్రసాదాలు తయారు చేస్తున్నారు. కొండగట్టుకు వచ్చే భక్తులకు అందించేందుకు ఇప్పటికే 4.5 లక్షల లడ్డూలను సిద్ధం చేశారు. ఉత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా సీతారాముల చరిత్ర, ఆంజనేయుడి చరిత్ర, సుందరకాండ వంటి అంశాలను నాటక రూపంలో ప్రదర్శించనున్నారు.

## కరోనా కేసులు పెరుగుతున్న దేశాలివే టూరిస్టులు జాగ్రత్త

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ప్రపంచాన్ని వణికించిన కరోనా మళ్ళీ వ్యాపిస్తున్న సంగతి తెలిసిందే.. సింగపూర్ వంటి దేశాల్లో ఇప్పటికే విస్తృతంగా వ్యాపిస్తోంది కరోనా. సింగపూర్ లో ఈ ఏడాది ఇప్పటికే 14 వేలకు పైగా కరోనా కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఇది గత ఏడాది కంటే 28 శాతం అధికమని తెలుస్తోంది. సింగపూర్ సహా..చైనా, హాంగ్ కాంగ్, థాయిలాండ్, సౌత్ ఈస్ట్ ఏసియాలో వేగంగా వ్యాపిస్తోంది కరోనా. ఆయా దేశాల్లో కొత్త వేరియంట్ వేగంగా వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది. చైనాలో గత సంవత్సరం వేసవి కాలంతో పోల్చితే.. ఈ ఏడాది నమోదవుతున్న కరోనా కేసుల సంఖ్య అధికంగా ఉందని తెలుస్తోంది. ఏప్రిల్ నెలలో జరిగిన సాంగ్ క్రాన్ ఫెస్టివల్




తర్వాత థాయిలాండ్ లో కరోనా వ్యాప్తి పెరిగినట్లు తెలుస్తోంది. కరోనా వేగంగా వ్యాపిస్తున్న క్రమంలో జనాల్లో లాక్ డౌన్ భయం మళ్ళీ మొదలైంది.. అయితే, కొత్త మ్యూటెంట్ అంత ప్రమాదమేమీ కాదని.. ఇప్పటిదాకా (మిగతా 3 లో)






## రాజ్‌భవన్‌లో చోరీ కేసులో మరో ట్విస్ట్.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 20**

చోరీ చేసిన హార్డ్ డిస్క్‌లో ఎలాంటి కీలక సమా చారం లేదని తెలిపిన పోలీసులు రాజ్‌భవన్‌లో పని చేసే శ్రీనివాస్ అనే ఉద్యోగి, ఓ మహిళా ఉద్యోగి ఫోటోలను మార్ఫింగ్ చేయడంతో ఆ కేసులో గతంలోనే శ్రీనివాస్ అరెస్ట్ బెయిల్‌పై బయటకి వచ్చాక రాజ్‌భవన్‌లోకి హెల్మెట్‌తో వచ్చి.. తాను వాడిన సిస్టమ్‌లోని మహిళ మార్ఫింగ్ ఫోటోలు ఉన్న హార్డ్ డిస్క్‌ను తీసుకుని వెళ్లిపోయాడని వెల్లడించిన పోలీసులు ఈ మేరకు శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ప్లేకార్డు లతో నిరసన

## పుంజనూర్ ఆంజనేయులు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు




నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం సామాన్యులపై బారాలు మోపుతూ సంపన్నులకు వరాలు ప్రకటిస్తున్న బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ విధానాలకు నిరసనగా మాగనూరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కార్డులతో మంగళవారం రోజు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్రం పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, కొన్నిటిని రద్దుచేసి యజమానులకు అనుకూలంగా తీసుకువస్తున్న నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని దేశ సంపదను బడా కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేస్తున్న విధానాన్ని విరమించుకోవాలని నిరసిస్తూ 45వ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల మేరకు కనీస వేతనం 26 వేల రూపాయలు ,నిర్ణయించి అమలు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ,ఆశ ,మధ్యాహ్న భోజన కార్మికులు, వివో ఏ, తదితర స్కీమ్ వర్కర్లందర్నీ కార్మికులుగా గుర్తించాలని కార్మిక చట్టాలను వర్తింప చేయాలని అన్నారు . సంఘం పెట్టుకునే హక్కు సంఘటితంగా సమ్మె చే సుకుని ,పోరాడే రాజ్యాంగపు హక్కును కాపాడాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు అనంతమ్మ కృష్ణవేణి సరిత అంజమ్మ సుభద్ర ఆశమ్మ అంగన్వాడి నాయకురాలు చంద్రకళ వివో ఏల సంఘం మండల అధ్యక్షులు పుంజనూర్ బాబు, రఘు ,కృష్ణ మధ్యాహ్న భోజన కార్మికులు మహబూబ్బి చాంద్ పాషా, నారాయణరెడ్డి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేనర్సింలు, పి.బాలరాజ్, ఎస్ఎఫ్ఐ నాయకులు నయీమ్ పాల్గొన్నారు.

# విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 ఇటీవల విడుదలైన టీజీ ఎంసెట్ ఫలితాలు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ. ర్యాంకు సాధించిన మక్తల్ మండలం సంగ0బండకి చెందిన సుశాంత్ రెడ్డిని మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన కార్యాలయంలో.శాలువతో సన్మానించి అభినందించారు అనంతరం ఉన్నత చదువులను అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భీమా నదిలో కొనసాగుతున్న సహాయక చర్యలు.




నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండలం కుసుమూర్తి భీమ నదిలో ముసలి బారిన పడిన తిప్పన్న ఆచూకీ కోసం ఇన్చార్జ్ తాసిల్దార్ ఆధ్వర్యంలో ఫైర్ రివ్యూ టీం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి నాలుగు రోజులైనా కనరాని తిప్పన ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మురం చేశారు ఆచూకీ తర్వాత కనిపెట్టే కుటుంబానికి సరైన న్యాయం చేకూర్చాలని గ్రామస్తులు స్థానికులు కోరుతున్నారు

# భద్రాద్రి రామయ్య చెంతకు 8 లైన్ హైవే రోడ్డు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ మే 20

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగా గ్రీన్ఫీల్డ్ హైవే నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నారు తల్లాడ నుంచి భద్రాచలం వరకు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రతి ప్రాధనలు వేగంగా సాగుతున్నాయి ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం 2,606 కేటాయించింది ఈ రహదారి ఖమ్మం జిల్లా, తల్లాడ, నుంచి భద్రాచలం, ములుగు భూపాలపల్లి, వరకు కొనసాగుతుంది

# వరంగల్ రైల్వే స్టేషన్ కొత్త లుక్ చూశారా?




వరంగల్ నివాస్ న్యూస్ మే 20

కాకతీయుల చరిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ సుందరంగా రూపుదిద్దుకుంది. మే 22న పునః ప్రారంభానికి సిద్ధమవుతోన్న ఈ రైల్వే స్టేషన్ ఫొటోలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. కాకతీయుల చరిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ సుందరంగా రూపుదిద్దుకుంది. మే 22న పునః ప్రారంభానికి సిద్ధమవుతోన్న ఈ రైల్వే స్టేషన్ ఫొటోలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. 'అమృత్ స్టేషన్ వరంగల్.. 2024 ఫిబ్రవరిలో పనులకు శంకుస్థాపన జరగ్గా.. మే 2025 నాటికి పనులు పూర్తి కావొచ్చాయి" అని పేర్కొంటూ గతంలో ఈ రైల్వే స్టేషన్ ఎలా ఉండేది? ఇప్పుడెలా ఉందో పోల్చేలా పలు చిత్రాలను షేర్ చేశారు. వరంగల్ రైల్వే స్టేషన్ను మే 22న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్గా పునః ప్రారంభిస్తారని వరంగల్ ఎంపీ కడియం కావ్య వెల్లడించారు. రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొనే ఈ కార్యక్రమానికి తనకు ప్రత్యేక ఆహ్వానం అందిందని ఆమె పేర్కొన్నారు. వరంగల్లో ఎస్కలేటర్లు, విశాలమైన పాదచారుల వంతెన, కళాత్మక శిల్పాలు, విశాలమైన ప్రాంగణం తదితర వసతులు వరంగల్లో కల్పించారు అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం రూ.25.11 కోట్లతో వరంగల్ రైల్వే స్టేషన్ను సుందరంగా తీర్చిదిద్దారని, ఇంకా కాజీపేటలో పనులు వేగంగా జరగాల్సి ఉందని ఎంపీ కావ్య తెలిపారు.

# చిన్నారి ప్రాణాలు బలిగొన్న మహిళ కారు డ్రైవింగ్ సరదా ఒకరు మృతి, ఒకరి పరిస్థితి విషమం





సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ మే 20

భర్తతో కలిసి కారు డ్రైవింగ్ నేర్చుకునేందుకు గ్రౌండుకు వెళ్లి, అదుపుతప్పి కారుతో చిన్నారులను ఢీకొన్న మహిళ సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పరిధిలోని నవ్య కాలనీలో నివాసం ఉంటున్న మహేశ్వరి అనే మహిళ, కారు నేర్చుకునేందుకు సాయంత్రం 5 గంటల సమయంలో భర్త రవిశేఖర్ తో కలిసి సమీపంలో ఉన్న నర్రెగూడెం గ్రౌండుకు వెళ్ళింది అదే సమయంలో గ్రౌండులో ఆడుకునేందుకు వచ్చిన శేఖర్, అనురాధ దంపతుల పిల్లలు మణిధర్ వర్మ (10), ఏకవాణి (12) డ్రైవింగ్ సీట్లో కూర్చున్న మహేశ్వరి కారును ముందుకు దూకించడంతో, అదుపుతప్పి పిల్లలపైకి దూసుకెళ్లిన కారు ఇద్దరు చిన్నారులు కారు చక్రాల కింద నలిగిపోవడంతో, అక్కడికక్కడే మృతిచెందిన బాలుడు మణిధర్ వర్మ.. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏకవాణి చిన్నారుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# ఏపీ తెలంగాణను వణికించేందుకు భారీ కుట్ర



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 20

హైదరాబాద్ లో భారీ పేలులకు ఐసిస్ కుట్ర చేస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి, ఎన్ఐఏ తెలంగాణ ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు ఈ కుట్రను భగ్నం చేసినట్లు తెలిసింది, ఏపీలోని విజయనగరంలో తీగ లాగితే హైదరాబాదులో డొంక కదులుతుందని సమాచారం. దేశవ్యాప్తంగా శాంతి భద్రతలకు పతనం కలిగించేందుకు కుట్రలు నడుస్తున్న దృశ్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,ను వనికించేం దుకు భారీ కుట్ర జరుగు తుందని తెలుస్తుంది, వీటితోపాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో పేలుళ్ల కోసం వ్యూహాత్మకంగా సిద్ధమవుతున్న గ్రూపును భద్రతా సంస్థలు అదుపు లోకి తీసుకుంటున్నాయి ఇందులో ఆరుగురు సభ్యులతో కూడిన తీవ్రవాద సంస్థ అల్-హింద్ ఇత్తేహ దుల్ ముసల్మాన్, కీలక పాత్ర పోషిస్తోంది. విజయనగరానికి చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్ జీవితం ఒక సాధారణ యువకుడి ప్రయాణంలా మొదలైంది. 2017లో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, ఎస్ఐ, గ్రూప్-1 పరీక్షలకు సిద్ధమవుతూ హైదరాబాదు లో శిక్షణ తీసుకున్నాడు. కానీ ఎస్ఐ సెలక్షన్లో విఫ లం కావడం, గ్రూప్-1లో స్థిరపడలేకపోవడం అతని మనస్తత్వాన్ని మార్చేసి నట్లు అనిపిస్తోంది. ఆ మధ్యకాలంలో 108 అంబులెన్స్ సర్వీసులో టెలికాలర్గా పని చేస్తూ బోయగూడకు చెందిన సయ్యద్ సమీర్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది అదే అతని జీవితాన్ని ఎడారిలోకి నెట్టిన మొదటి అడుగు అయ్యింది. సమీర్ ద్వారా వరంగల్కు చెందిన పరహాన్ మొయిన్, యూపీకి చెందిన బాదర్ వంటి మిగతా తీవ్రవాదులతో పరిచయమయ్యాడు. సమాజంలో ముస్లింలపై జరుగుతున్న అన్యాయాల పేరుతో చర్చలు, ఆగ్రహం, చివరికి తీవ్రవాద మార్గం వైపు మలుపు తీసుకున్న ఈ గ్రూపు ముంబై, ఢిల్లీ వంటి నగరాల్లో గోప్యంగా సమావేశాలు నిర్వహిం చాయి. ఒమన్లోని హైదరాబాదు వాసి ఇమ్రాన్ అక్రమ్ మార్గదర్శకత్వంలో పేలుడు పదార్థాల కొనుగోలు, వాటిని ఉపయోగించి ఐ.ఈ.డి బాంబులు తయారు చేయడం మొదలైంది. ఈ బాంబులను జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పేల్చాలని, ముందు "డమ్మీ బ్లాస్ట్ నిర్వహించాలని కూడా ప్రణాళిక రూపొందించారు. ఈ కుట్రకు సాంకేతిక ప్లాట్ఫార్ములు కూడా నిలయాలుగా మారాయి. సిగ్నల్ వంటి షాడో కమ్యూనికేషన్ యాప్లలో తరచూ మాట్లాడుతూ, అబూ ము సబ్ అనే విదేశీ మూడ్గాడ్ సూచనలతో ముందుకెళ్లా రు.జిహాదీ చర్యల్లో భాగం గా అవసరమైతే ప్రాణత్యా గం చేయాలన్న నిబద్ధతకు సిరాజ్, సమీర్ అంగీకరించారు. ఈ ఘోర కుట్ర వ్యూహం గట్టిగానే మెలిగింది కానీ, కేంద్ర బలగాల , రాష్ట్ర పోలీసుల నిఘాకు చివరికి లొంగిపోయింది. వీరి పక్కా కమ్యూనికేషన్, విదేశీ నిధుల ప్రవాహం, ఐ ఈ డి తయారీ సామర్థ్యం అన్నీ కలిపి ఒక దేశవిద్రోహ కుట్రగా వెలుగులోకి వచ్చింది.

# బిగ్ బ్రేకింగ్ కేసీఆర్, హరీశ్ రావు, ఈటలకు కాళేశ్వరం కమిషన్ నోటీసులు








హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 20కాళేశ్వరం కమిషన్ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రులు హరీశ్ రావు, ఈటల రాజేందర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి తమ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. వారిలో ఒక్కొక్కరికి ఒక్కో డేట్ కేటాయించి ఆ రోజు విచారణకు రావాలని సూచించింది. కేసీఆర్ కు జూన్ 5, హరీశ్ రావుకు జూన్ 6న, ఈటల రాజేందర్ కు జూన్ 9న రావాలని వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి అవకతవకలు జరిగాయని భావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై విచారణకు కమిషన్ ను నియమించింది. జస్టిస్ పినాకి చంద్రఘోష్ చైర్మన్ గా కమిషన్ ఏర్పాటైంది. ఈ కమిషన్ ఇప్పటికే దీనికి సంబంధించి వలుమార్లు, ఇంజినీరింగ్ ఇతర విభాగాలకు సంబంధించి విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో గడువును పలుమార్లు ప్రభుత్వం పొడిగించింది. కాళేశ్వరం జ్యుడీషియల్ కమిషన్ గడువు ఈనెల 31తో ముగియనుంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ గడువును మరో రెండు నెలలు పొడిగించింది. జులై 31వరకు పొడిగిస్తూ సోమవారం ఇరిగేషన్ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. వాస్తవానికి ఈ వారంలోనే ప్రభుత్వానికి కమిషన్ తన రిపోర్టు అందజేసేందుకు సిద్ధమైంది. అధికారులు, ఇంజనీర్లను విచారించి రిపోర్టుకు తుది మెరుగులు దిద్దుతుంది. ఈ క్రమంలో ప్రభుత్వం అకస్మాత్తుగా కమిషన్ విచారణ గడువును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వ విధాన నిర్ణయాలకు సంబంధించి నాటి సీఎం కేసీఆర్, నాటి ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు, నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ను విచారణకు పిలుస్తారని ప్రచారం జరిగింది. అనుకున్నట్లుగానే కమిషన్ కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్లకు విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం కేసీఆర్ ఎర్రవల్లి ఫార్మ్ హౌస్ లో ఉన్నారు. హరీశ్ రావు సిద్ధిపేటలో ఉన్నారు. అయితే, తమకు ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ నుంచి నోటీసులు అందలేదని హరీశ్ రావు తెలిపారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతుంది. ఈ విచారణలో భాగంగా నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్ , నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు.. ఇలా అందరిని విచారించింది. ముందుగా వంద రోజుల్లో విచారణ పూర్తి చేయాలనే లక్ష్యంతో కమిషన్ ముందుకు వెళ్లింది. దాదాపు వందకుపైగా అధికారులు, ఇంజనీర్లను కమిషన్ విచారణకు పిలిచింది. ఈనెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంది. అయితే, ప్రభుత్వం మళ్లీ రెండు నెలలుపాటు కమిషన్ విచారణ గడువును పెంచింది. గతంలోనూ ప్రభుత్వం పలు సార్లు కమిషన్ గడువును పొడిగించింది.

# రాజ్ భవన్ లో దొంగలు పడ్డారు!



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే20

నిత్యం కట్టుదిట్టమైన భద్రతలో ఉండే రాజ్ భవన్ లోనే చేతివాటం చూపించాడు ఓ జాదు గాడు, హైదరాబాద్ నడి ఒడ్డున గల తెలంగాణ అధికారిక నివాసం రాజ్ భవన్ లో కొద్ది రోజుల క్రితం ఈ దొంగతనం జరిగినట్టు తెలుస్తుంది, ఇప్పుడు ఈ ఘటన రాష్ట్రంలో సంచ లనం చోటుచేసుకుంది.. గవర్నర్ అధికార నివాసం లోకి దర్జాగా వెళ్లిన ఓ వ్యక్తి.. మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ రూమ్ లోకి చొరబడి నాలుగు హార్డ్ డిస్కులు ఎత్తుకెళ్లాడు.ఈ నెల 13న ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. రాజ్భవన్లోని సుధర్మ భవన్లో కొన్ని కంప్యూటర్ల నుంచి నాలుగు హార్డ్ డిస్కులు కనిపించకుండా పోయిన విషయాన్ని అధికారులు ఆలస్యంగా గుర్తించారు. దీనిపై వారు వెంటనే పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజ్భవన్ వంటి అత్యంత భద్రత ఉండే ప్రదేశంలో ఈ తరహా ఘటన జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది.ఫిర్యాదు అందుకున్న పంజాగుట్ట పోలీసులు వెంటనే రంగంలోకి దిగి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక విచారణలో భాగంగా ఈ చోరీకి పాల్పడింది,రాజ్భవన్లో ఔట్సోర్సింగ్ పద్ధతిలో కంప్యూటర్ హార్డ్వేర్ ఇంజనీర్ గా పనిచేసే శ్రీనివాస్ గా పోలీసులు గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించినట్లు తెలిసింది. అనంతరం శ్రీనివాస్ను అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ హార్డ్ డిస్కులలో ఏ విధమైన సమాచారం ఉందనే విష యంపై స్పష్టత రావాల్సి ఉంది.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి : మంత్రి

నివాస్ న్యూస్ ప్రతినిధి

సాలూరు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని, పార్టీని ప్రతి ఒక్క ఇంటికి తీసుకెళ్లేలా రాబోయే ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ, శిశుసంక్షేమశాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కోరారు. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మినీ మహానాడు కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రతి కార్యకర్త పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేలా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే కాలంలో కూడా ప్రతి ఎన్నికల్లో టిడిపిని ప్రతి ఇంటికి తీసుకువెళ్లి గెలుపు దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని, కార్యక్రమాన్ని ఇంటి ఇంటికి తీసుకువెళ్లి ప్రజలకు కార్యక్రమాలను వివరించాలని సూచించారు. అలాగే సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని, అలాగే పార్టీకి ప్రతి ఒక్కరూ విధేయత ప్రదర్శించాలని కోరారు. పార్టీ గ్రామ, మండల కమిటీలను నియమించుకొని కడపలో జరిగే మహానాడుకు హాజరై ఆ కార్యక్రమాన్ని



జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సాలూరు, మక్కువ, పాచిపెంట, మెంటాడ మండలాల టిడిపి అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు, ఆముదాల పరమేష్, గుల్ల వేణుగోపాలరావు, ముఖీ సూర్యనారాయణ, చలుమూరి వెంకట్రావు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్ వాహనాల కెప్టెన్లు ధర్నా

ఒంగోలు సిటీ : తల్లీ బిడ్డ ఎక్స్ప్రెస్ వాహనాల్లో పనిచేస్తున్న కెప్టెన్ల (డ్రైవర్లు)గా సమస్యలకు పరిష్కారం చూపాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. యూనియన్ కార్యదర్శి విఆర్. గంగయ్య అధ్యక్షతన కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటనపల్లి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు, జివి. కొండారెడ్డి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పెంట్యాల కల్పన పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. అనంతరం గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ కేవలం రూ.7,870 వేతనంతో రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖలో పని చేయించుకోవడం దారుణమన్నారు.కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# వేతనాలు పెంచాలంటూ ప్రైవేట్ బస్సు డ్రైవర్ల ధర్నా!



**మంథని నివాస్ న్యూస్ మే 20**

ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు వేతనాలు పెంచాలని మంథని డిపోకు చెందిన ప్రవేట్ ఆర్టీసీ డ్రైవర్లు చేపట్టిన సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రైవేట్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు కేతిరి మహేష్ మాట్లాడుతూ..చాలిచాలని వేతనాలతో 12 గంటలు పని చేస్తున్న ప్రైవేటు ఆర్టీసీ డ్రైవర్లకు ఇప్పటి వరకు జీతాలు పెంచకుండా యాజమాన్యం వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రవేట్ బస్సు యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత వారు పరిచయం ఉన్న డ్రైవర్లతో బస్సులు నడిపించుకుంటూ మాకు అన్యాయం చేస్తు న్నారని వారు ఆరోపిం చారు రెండు సంవత్సర ఒకసారి వేతన సవరణ ఉండగా. ఆ నిబంధనలు ఆర్టీసీ ప్రైవేట్ యాజమాన్యం పట్టించు కోవడంలేదని వారు వాపోయారు. వెంటనే యాజమాన్యం చర్చలకు పిలిచి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ బస్సు యూనియన్ అధ్యక్షులు కేతిరి మహేష్, ఉపాధ్యక్షులు వైద్య శ్రీనివాస్,కార్యదర్శి కోరవేన సతీష్, కోశాధికారి మహమ్మద్ అప్సర్, బండి రాకేష్, కార్యవర్గ సభ్యులు పి రాజయ్య ఏ కోటీశ్వరరావు, ఏ నరేష్,ఏ శ్రీకాంత్,బి అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

# కన్న కూతురిని కడతేర్చిన కసాయి తల్లి



**నాగర్ కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ మే 20**

గొంతు నులిమి చంపి, నీటి గుంతలో పడేసి ఏడేళ్ల కూతురిని హత్య చేసిన తల్లి, గతంలో భర్తను కూడా హత్య చేసిన మహిళ నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన ఎల్లమ్మ అనే మహిళ గతంలో తన భర్తను హత్య చేయగా, ఇప్పుడు తన కూతురు నందిని (7) ని కూడా గొంతు నులిమి చంపి, నీటి గుంటలో పడేసి హత్య చేసిన ఎల్లమ్మ సంఘటనా స్థలానికి చేరుకొని మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# 9 ఏండ్ల క్రితం చనిపోయిన వ్యక్తిపై భూకబ్జా కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ సస్పెండ్



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ మే 20**

వరంగల్ పరిధిలోని ఏజే మిల్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జె. వెంకట రత్నంను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ ఓ భూ వివాదం కేసులో బాధితులకు న్యాయం చేయకుండా.. తప్పుడు కేసును నమోదు చేయడమే కాకుండా ఈ కేసులో9 ఏండ్ల క్రితం మరణించిన వ్యక్తి పేరును కూడా నమోదు చేసి నిందితులకు సహకరించిననందుకు.అలాగే మరో కేసులో మహిళా నిందితురాలిని పోలీస్ స్టేషన్ఆవరణలో లైంగిక వేధింపులకు గురిచేసిట్లుగా విచారణలో నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ

# లైంగిక వేధింపుల కేసులో సీఐ సస్పెండ్?



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ మే 20**

వరంగల్ కమిషనరేట్ పరిధిలోని పరకాలలో పీఎస్‌లో గతంలో సిఐగా పనిచేసిన వెంకటరత్నం కొద్దిరోజుల క్రితం అక్కడి నుండి వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కు ట్రాన్స్‌ఫర్ అయ్యారు ఇక్కడ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. అయితే స్థానిక మంత్రి అనుచరుడి మెప్పుకోసం కొన్నాళ్లు వాళ్లకు అనుకూ లంగా పని చేసిన ఇతను వాళ్ల ద్వారా ప్రశంసలు పొందాడు. ఆ తర్వాత కొన్ని విషయాల్లో వారిని తప్పుదారి పట్టించి తన వ్యక్తిగత కార్యక్రమాలతో పోలీస్ శాఖకు మచ్చ తెచ్చే విదంగా ప్రవర్తించారని అతనిపై విమర్శలు ఉన్నాయి. అయితే నగరంలో కొద్ది రోజుల క్రితం హత్యకు గురైన ఓ వైద్యుడి భార్య పట్ల ఇతను అసభ్యంగా ప్రవర్తించినట్లు పోలీస్ శాఖలో తీవ్ర చర్చ జరిగి నట్టు సమాచారం. అయితే వైద్యుడి హత్యకేసులో అతని భార్యే ప్రధాన నిందితురాలిగా గుర్తించిన పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిందని ప్రియుడితో సహా ఆమెను జైలుకు పంపారు. ఈ క్రమంలో జైల్లో ఖైదీగా ఉన్న వైద్యుడి భార్యను విచారణ పేరుతో మూడురోజుల కస్టడీకి తీసుకున్న సీఐ.. పీఎస్ ఆవరణలోనే ఆమె పట్ల లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే కస్టడీ విచారణ తర్వాత ఆమెను జైలుకు తరలించే సమయంలో ఈ విషయం బయటికి రావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సున్ ప్రీత్ సింగ్ ఘటనపై విచారణ చేపట్టారు.విచారణలో లైంగిక వేధింపులు నిజమని తేలడంతో ఆ సీఐని సీపీ సస్పెండ్ చేశారు.అయితే ఇతనిపై ఇవే కాకుండా మరికొన్ని ఆరోపణలు కూడా ఉన్నట్టు తెలుస్తోంది.

# విజయనగరంలో పేలుళ్లకి ప్లాన్!




**విజయనగరం నివాస్ న్యూస్ మే 20**

హైదరాబాద్లో పట్టుబడిన ఇద్దరు ఉగ్రవాదులు విచారణలో సంచలన విషయాలు ప్రస్తావించినట్లు సమాచారం. 'సిరాజ్, సమీర్తో పాటు కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన ఇంకో నలుగురు కలిసి ఓ బృందంగా ఏర్పడ్డారు. సౌదీలో ఉన్న ఐసిస్ హ్యాండ్లర్ నుంచి వీరికి ఆదేశాలు వస్తుండేవి. అతడి ఆదేశాల మేరకు సిరాజ్, సమీర్ విజయనగరంలో తమ పేలుడు పదార్థాల్ని ప్రయోగించాలనుకున్నారు' అని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి..

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు.

## కేక్ కట్ చేసిన అభిమానులు



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తడం పట్టణంలో సెవెన్ హిల్స్ ఏరియా నందు నందమూరి తారక రామారావు అభిమానులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జూ.ఎన్టీఆర్ వైస్ ప్రెసిడెంట్ నవీన్,నరేష్, రావణ్, పవన్,సాహస్ స్టీల్,జేమ్స్, నవీన్, గోవర్ధన్,సాగర్,ఆఫ్రీద్,ప్రసాద్ మణికంఠ,వెంకీ,రాకేష్, పర్సా ధ్రువన్ స్థానిక యువకులు ఎన్ టి ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# మొదటి పేజీ తరువాయి

# కరోనా కేసులు పెరుగుతున్న దేశాలివే టూరిస్టులు జాగ్రత్త

ఈ వైరస్ సోకినవారిలో స్వల్ప అనారోగ్యం మినహా పెద్దగా లక్షణాలేవీ కనిపించలేదని చెబుతున్నారు వైద్యులు.

ఈ దేశాల్లో వేగంగా వ్యాపిస్తోంది

హాంకాంగ్ హాంగ్ కాంగ్ లో కరోనా కొత్త వేరియంట్ వేగంగా వ్యాపిస్తోంది.. కోవిడ్ టెస్ట్ లో పాజిటివ్ గా నమోదవుతున్నవారి సంఖ్య మార్చిలో 1.7 శాతం ఉండగా.. మే నెలలో ఇది 11.4 శాతం అయ్యిందని తెలిపారు అధికారులు. ఆగస్టు 2024 కంటే ఇది ఎక్కువ అని తెలిపారు. హాంగ్ కాంగ్ లో ఇప్పటిదాకా 81 మందికి తీవ్ర లక్షణాలు కనిపించగా 30 మంది మరణించినట్లు తెలిపారు. వీరిలో ఎక్కువ మందికి ముందుగానే అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తెలిపారు అధికారులు.

సింగపూర్: సింగపూర్ లో మే నెలలో కరోనా వ్యాప్తి 28శాతం పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పటికే 14 వేలకు పైగా కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. కరోనా లక్షణాలతో ఆసుపత్రుల్లో చేరుతున్నవారి సంఖ్య 30 శాతం పెరిగినట్లు తెలుస్తోంది.

చైనా: చైనాలో కూడా కరోనా కేసులు మళ్ళీ పెరుగుతున్నాయి.. గత వేసవితో పోల్చితే ఈ ఏడాది నమోదవుతున్న కరోనా కేసుల సంఖ్య పెరిగినట్లు తెలుస్తోంది. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో పాజిటివ్ గా నమోదవుతున్న కేసుల సంఖ్య రెట్టింపయ్యిందని తెలిపారు అధికారులు.

ఆందోళన, భయం

ఆయా దేశాల్లో కరోనా వేగంగా వ్యాపిస్తున్న క్రమంలో మళ్ళీ లాక్ డౌన్ తప్పదా అనే భయం చాలామందిలో మొదలైంది..

వాస్తవానికి ప్రస్తుతం వ్యాపిస్తున్న వేరియంట్ అంత ప్రమాదకరమైనది కాదని చెబుతున్నారు డాక్టర్లు. ముందుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారిపై మాత్రమే తీవ్ర ప్రభావం ఉన్నట్లు తెలిపారు వైద్యులు.

# గుల్జార్ హౌజ్ అగ్నిప్రమాదాల్లో మృతుల కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతాదయాకర్ రెడ్డి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



హైదరాబాద్ లో గత ఆదివారం జరిగిన గుల్జార్ హౌజ్ లో అగ్ని ప్రమాదంలో దాదాపుగా 17 మంది చనిపోయాడం జరిగింది ఇట్టి భవనాన్ని పరిశీలించి , మృతుల కుటుంబాలను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి కొత్తకోట సీతాదయాకర్ రెడ్డి ప్రభుత్వం తరుపున మృతుల కుటుంబాలను అన్నివిధాల అందుకుంటాము అని అలాగే మృతులకు తగిన పరిహారం చెల్లిస్తామని ఇట్టి ప్రమాదం గల కారణాలను సీఎం రేవంత్ రెడ్డి గారికి తెలియజేసి ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా చూసుకుంటామని ప్రభుత్వం తరఫున తను హామీ ఇస్తున్నాను అని అంటూ అట్టి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తగిన పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చిన ఆమె! ఇట్టి ప్రమాదంలో ఎక్కువగా బాలబాలికలు మృతువాటా పడడం తనను ఎంతో కలచివేసింది అని సీతాదయాకర్ రెడ్డి తెలిపారు.

# టీటీడీ బోర్డు సమావేశం ముఖ్య నిర్ణయాలు

**తిరుమల నివాస్ న్యూస్ మే 20**




మంగళవారంరోజు అన్నమయ్య భవనంలో జరిగిన టీటీడీ బోర్డు సమావేశం నిర్ణయాలు వెల్లడించిన ఈవో శ్యామలరావు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో ఉన్న పచ్చదనాన్ని అటవీశాఖ ద్వారా 68.14 శాతం నుండి 80 శాతానికి పెంచేందుకు నిర్ణయం. ప్రభుత్వ ఆమోదం వచ్చాక దశలవారీగా 2025-26 సంవత్సరంలో రూ.1.74కోట్లు, 2026-27 సంవత్సరంలో రూ.1.13కోట్లు, 2027-28 సంవత్సరానికి రూ.1.13కోట్లు ప్రభుత్వ అటవీశాఖకు విడుదల చేసేందుకు నిర్ణయం. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వేంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, నాగాలాపురం వేదనారాయణస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాల అభివృద్ధి కోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారు చేసేందుకు ఆర్కిటెక్ట్ ల నుండి సాంకేతిక, ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయం. తిరుమలలోని విశ్రాంత భవనాల పేర్లు మార్పు చేయాలని నిర్ణయం. ఇండియన్ ఆర్మీకి చెందిన సైనిక్ నివాస్ పేరు విషయంలో వారితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్ల లైసెన్సు ఫీజును నిర్ణయించే అంశంపై ఆమోదం. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరొందిన సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం. ఆకాశగంగ, పాపవినాశనం ప్రాంతాలను భక్తులు విశేష సంఖ్యలో సందర్శిస్తున్న నేపథ్యంలో ఇక్కడ ఆధ్యాత్మిక, పర్యావరణ, మౌలిక సదుపాయాలను మరింత పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని నిర్ణయం. రాయలసీమకే తలమానికంగా ఉంటూ ఎందరో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఆర్థిక సహాయంగా ఏడాదికి ఇప్పుడు అందిస్తున్న రూ.60కోట్లతో పాటు అదనంగా మరో రూ.71 కోట్లు అందించేందుకు ఆమోదం. స్విమ్స్ లో ప్రస్తుతం ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది నియామకం చేపట్టేందుకు నిర్ణయం. అదేవిధంగా 85శాతం నిర్మాణాలు పూర్తి చేసుకున్న భవంతులను (అంకాలజీ మరియు పద్మావతి చిన్ని పిల్లల ఆసుపత్రిలతో కలిపి) త్వరలోనే మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చేలా నిర్ణయం. టీటీడీలో పని చేస్తున్న అన్యమతస్తులను బదిలీ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకునేందుకు ఆమోదం. తిరుమల ఆలయ భద్రతను దృష్టిలో పెట్టుకుని యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడాలని నిర్ణయం. దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని ఆధికారులకు ఆదేశం. ఒంటిమిట్టలో భక్తులకు అన్నదానం సేవలను మరింత పెంచాలని నిర్ణయం. తుళ్లూరు మండలం అనంతవరంలోని టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయం. ఇందుకు రూ.10 కోట్లు కేటాయించేందుకు ఆమోదం. శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్ట్స్ లెవల్ చిత్రబృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం.

# తెలంగాణలో 77 మంది డీఎస్పీల బదిలీ




**హైదరాబాద్ నివాస్ న్యూస్**

మే 20 మే తెలంగాణలో భారీగా డీఎస్పీలు బదిలీ అయ్యారు. మొత్తం 77 మందిని బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయన్నారు. హైదరాబాద్ ,సైబరాబాద్ లో పలువురు ఏసీపీ లకు బదిలీలు పోస్టింగ్ ఇచ్చారు. బాలానగర్ ఏసీపీగా పి నరేష్ రెడ్డి, శంషాబాద్ ఏసీపీగా శ్రీకాంత్ గౌడ్, చిక్కడపల్లి ఏసీపీగా సిహెచ్ శ్రీకాంత్, మాదాపూర్ ఏసీపీగా సిహెచ్ శ్రీధర్, మేడ్చల్ ఏసీపీగా సిహెచ్ శంకర్ రెడ్డి, సంతోష్ నగర్ ఏసీపీగా సుక్ దేవ్ సింగ్, మలక్ పేట ఏసీపీగా సుబ్బరామిరెడ్డి. గాంధీనగర్ ఏసిపి గా ఏ యాదగిరి, ఎస్సార్ నగర్ ఏసీపీగా ఎస్వీ రాఘవేంద్రరావు, కాచిగూడ ఏసీపీగా వై హరీష్ కుమార్, చాంద్రాయణగుట్ట ఏసిపి గా ఏ సుధాకర్, కూకట్ పల్లి ఏసీపీగా ఈ రవి కిరణ్ రెడ్డి, పేట్ బషీరాబాద్ ఏసిపి గా ఏసీ బాల గంగిరెడ్డి బదిలీ అయ్యారు. పంజాగుట్ట ఏసీపీగా పి మురళీకృష్ణ, మహేశ్వరం ఏసీపీగా ఎస్ జానకి రెడ్డి, షాద్ నగర్ ఏసీపీగా ఎస్ లక్ష్మీనారాయణ, సైదాబాద్ ఏసీపీగా సోమ వెంకటరెడ్డి, గోషామహల్ ఏసిపి గా ఎస్ సుదర్శన్, కాచిగూడ ఏసీపీగా వై వెంకట్ రెడ్డి, చిలకలగూడ ఏసీపీగా శశాంక్ రెడ్డి, మహంకాళి ఏసీపీగా ఎస్ సైదయ్య, అబిడ్స్ ఏసిపిగా పి ప్రవీణ్ కుమార్, సిరిసిల్ల స్పెషల్ బ్రాంచి డీఎస్పీ మురళీకృష్ణ, సిరిసిల్ల డిసిఆర్బి డీఎస్పీ శ్రీనివాస్ రామగుండం ట్రాఫిక్ ఏసీపీగా బదిలీ అయ్యారు.

# సత్తా చాటిన కాజీపేట ఎడ్ల జత

పిసిపల్లి: **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఈనెల 22న హనుమాన్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని పాలేటి గంగమ్మ గుడి ఆవరణ వద్ద 36 అడుగుల అభయాంజనేయ స్వామి దేవస్థానం నిర్వాహకులు కొంపల్లి మాలకొండ ఆధ్వర్యంలో మంగళవారం ఎడ్లకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీల్లో కాజీపేటకు చెందిన ఇరగంరెడ్డి లక్ష్మిరెడ్డి, తనుబొద్ధి రవిశంకర్ రెడ్డి చెందిన ఎడ్ల జత 5113.3 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచి రూ.50,116 నగదు బహుమతిని కైవసం చేసుకున్నాయి. దర్శికి చెందిన గరికపాటి వెంకట్ ఎడ్ల జత 5002.7 అడుగులు ద్వితీయ స్థానంలో నిలిచి రూ. 40,116 నగదు బహుమతిని సాధించాయి. తెలంగాణాకు చెందిన జక్కుల సహస్ర యాదవ్, డాక్టర్ హుస్సేన్ ఎడ్ల జత 4838.8 అడుగులు లాగి తృతీయ స్థానంలో నిలిచి రూ. 30.116 నగదు బహుమతిని అందుకున్నాయి. గరికపాటి లక్ష్మయ్య చౌదరి, నుసుం బైపిరెడ్డి కి చెందిన ఎడ్ల జడ 4,806.8 అడుగులు తృతీయ స్థానంలో నిలిచి 20,116 నగదు బహుమతిని అందుకున్నాయి.ఈ పోటీలకు వ్యాఖ్యాతగా కొండు వెంకటరామిరెడ్డి వ్యవహరించారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ ఇంజనీర్లను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

## పనితీరు బాగుందని సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు,బయ్యారము నందు నిర్మించిన డెబ్రీఫింగ్ హాల్స్ కాలపారామితి కంటే ముందే పూర్తి చేసినందుకు గిరిజన శాఖ ఐటిడిఏ భద్రాచలం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ మరియు పాల్వంచ డివిజనల్ ఇంజనీర్ టి.మధుకర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఘనంగా సన్మానించి అభినందించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తముగా ఐటిడిఏ ఇంజనీర్ల పనితీరుని చాలా బాగుందని గిరిజన గ్రామాల్లో అభివృద్ధి పనులని యుద్ధప్రాతిపాదికన పూర్తి చేసి మెరుగైన సౌకర్యాలు అందించాలని తెలిపారు.

# దేశవ్యాప్తంగా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులకు ఒకే ర్యాంకు, ఒకే పెన్షన్ విధానం వర్తిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.



**ఢిల్లీ/హైడ్రా బాధ్ నివాస్ న్యూస్ మే 20**

రిటైర్డ్ న్యాయమూర్తులు. వారి పదవీ విరమణ తేదీలు, న్యాయమూర్తులుగా వారు పదవులు చేపట్టిన తేదీలతో సంబంధం లేకుండా. ఒకే తరహా సమాన పింఛను ఇవ్వాలని పేర్కొంది.


# ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌ను కలిసిన హరీశ్‌రావు



**సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ మే 20**

గజ్వేల్‌సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు కలిశారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. జూన్ 5న విచారణకు రావాలని కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులిచ్చింది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేస్తోంది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారికి కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పాటైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీకంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది.

# విశాఖ డిప్యూటీ మేయర్ గోవిందరెడ్డి



**విశాఖపట్నం నివాస్ న్యూస్ మే 20**

ఏపీలో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్గా గోవిందరెడ్డి ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్, ఎన్నికల అధికారి యూ. అశోక్ ప్రకటించారు. గోవిందరెడ్డి పేరును ఎమ్మెల్యే గణబాబు ప్రతిపాదించారు.59 మంది సభ్యులు ఏకగ్రీవంగాఆమోదం తెలపడంతో గోవిందరెడ్డి డిప్యూటీ మేయర్ గా ఎన్నిక అయ్యారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును అభినందిస్తూ బిల్ గేట్స్ లేఖ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 20**

అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ డెవలప్మెంట్ కోసం గేట్స్ ఫౌండేషన్తో ఒప్పందం చేసుకున్నందుకు CM చంద్రబాబును బిల్ గేట్స్ అభినందిస్తూ లేఖ రాశారు. 'CM చంద్రబాబు నాయకత్వంలో గేట్స్ ఫౌండేషన్-ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యంతో అద్భుతమైన పురోగతి సాధిస్తాం. టెక్నాలజీ, ఇన్నోవేషన్ పట్ల సీఎం ఆసక్తి చూపారు. విద్య, ఆరోగ్యంపై ఒప్పందం చేసుకోవడాన్ని అభినందిస్తున్నా. ఈ భాగస్వామ్యం ఇలాగే కొనసాగాలి' అని లేఖలో పేర్కొన్నారు.

# హైదరాబాద్రాజ్‌భవన్ హార్డ్‌డిస్క్ చోరీకేసులో ట్విస్ట్

## రాజ్‌భవన్ ఉద్యోగి శ్రీనివాస్ అరెస్ట్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 20**

మహిళను వేధించిన కేసులో గతంలోనూ అరెస్ట్ మహిళా ఉద్యోగి ఫొటోలు మార్ఫింగ్ చేసిన శ్రీనివాస్ మహిళకు మార్ఫింగ్ ఫొటోలు పంపిన శ్రీనివాస్ కంప్యూటర్‌లో ఇంకా ఫొటోలు ఉన్నాయంటూ బెదిరింపులు ఈ నెల 12న అరెస్ట్ చేసిన పంజాగుట్ట పోలీసులు బెయిల్‌పై రాగానే రాజ్‌భవన్‌కు వెళ్లిన శ్రీనివాస్ చోరీ తర్వాత మరో హార్డ్‌డిస్క్ అమర్చిన శ్రీనివాస్ హార్డ్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్


# గుల్జార్ హౌజ్ ప్రమాదం కమిటీ ఏర్పాటు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 20**

హైదరాబాద్ గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాదంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ కోసం ఆరుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కమిటీలో జి హెచ్ ఎం సి.కమిషనర్ ఆర్వీ కర్ణన్, హెచ్.వై.డి కలెక్టర్ అనుదీప్, హెచ్.వై.డి.సీపీ సీవీ ఆనంద్, ఫైర్ డీజీ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, టి జి.ఎస్.పి.డి.సి.ఎల్ .సీఎండీ ఉన్నారు. కాగా.ఈ ప్రమాదంలో 17 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

# ఎల్లుండి ఢిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 20**

ఈనెల 23న పలువురు కేంద్ర మంత్రులతో చంద్రబాబు భేటీ ఈనెల 24న నీతిఆయోగ్ సమావేశంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

# సీనియర్ సిటిజన్ల కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 20**

ఏపీ ప్రభుత్వం సీనియర్ సిటిజన్లకు తీపికబురు చెప్పింది. ఏపీసదరం సర్టిఫికెట్లు, పి ఎం జె వై వందన వయోవృద్ధుల హెల్త్ స్కీమ్‌పై కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం గురించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సదరం సర్టిఫికెట్లు, పి ఎం జె వై వయో వందన హెల్త్ స్కీమ్ గురించి చర్చించారు. సదరం స్లాట్ బుకింగ్ కోసం గ్రామ సచివాలయాలు, మీసేవ కేంద్రాలతో పాటు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అర్హత లేని వారికి సదరం సర్టిఫికెట్లు జారీ చేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. 70 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ పి ఎం జె ఏ వై.వయో వందన పథకం కింద రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే యునిక్ డిజేబిలిటీ ఐడెంటిటీ కార్డు యూడీఐడీ లను రాష్ట్రంలోని దివ్యాంగులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. 70 ఏళు నిండిన ప్రతి ఒక్కరికీ పీఎంజేఏవై వయో వందన పథకం కింద రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని చెప్పారు మంత్రిడోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి. ఈ పథకానికి ఎలాంటి సామాజిక, ఆర్థిక నిబంధనలు లేవని తెలిపారు. అంటే, ఎవరికైనా ఈ పథకం వర్తిస్తుంది. రాష్ట్రంలో దాదాపు 25 లక్షల మంది ఈ పథకానికి అర్హులు ఉంటారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. యు డి ఐ డి.కార్డుల జారీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, మీసేవ



కేంద్రాలతో పాటు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం పోర్టల్‌ను యూడీఐడీ పోర్టల్‌ను అనుసంధానం చేసి స్లాట్ బుకింగ్‌కు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్లాట్ బుక్ చేసుకున్నప్పటి నుంచి నెల రోజుల్లోపు దివ్యాంగులకు సర్టిఫికెట్లు ఇచ్చేలా చూడాలని చెప్పారు. రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ మేలు చేసేందుకు యూడీఐడీ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల దివ్యాంగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అదేవిధంగా మనమిత్ర వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. దీని ద్వారా ఇంట్లో నుంచే దరఖాస్తు చేసుకోవచ్చు. దివ్యాంగ శాతం 40 కన్నా తక్కువగా ఉంటే తెలుపు రంగు కార్డు ఇస్తారు. 40% నుంచి పైబడి 80 ఏళ్లలోపు ఉన్న వారికి పసుపు రంగు కార్డు ఇస్తారు. దివ్యాంగ శాతం 80 లేదా అంతకన్నా ఎక్కువ ఉన్న వారికి నీలం రంగు కార్డును జారీ చేస్తారు. దివ్యాంగుల శాతం ఆధారంగా కార్డులు ఇస్తారు. ఈ మేరకు మంత్రి స్వామి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

# ఏపీ క్యాబినెట్‌లో రైతుల సమస్యలపై సుదీర్ఘ చర్చ.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 20**

గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని వివరించిన అధికారులు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు వివరించిన అధికారులు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన ముఖ్యమంత్రి



చంద్రబాబు.

# భద్రాచలాన్ని అభివృద్ధి పథం..!

## అందుకు రూ.2606 కోట్ల ఆధ్యాత్మిక రహదారి ప్రాజెక్టు..! న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి



**భద్రాచలం ప్రతినిధి నివాస్ న్యూస్ మే 20:**

రాష్ట్ర-కేంద్రాల కృషికి ఫలితంగా అభివృద్ధి ప్రాజెక్టులు

భద్రాచలం శ్రీ సీతా రామ చంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి, భక్తుల రాకపోకల సౌలభ్యార్థం గాను తల్లాడ – భద్రాచలం – బొగత జలపాతం మీదుగా ములుగు, భూపాలపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.2606 కోట్ల నిధులను మంజూరు చేసింది.

మోదీ, గడ్కరీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కృతజ్ఞతలు

ఈ భారీ అభివృద్ధి ప్రణాళికకు నిధులు కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు పిట్టా శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఆధ్యాత్మిక పర్యాటకానికి ఓ విశాల ద్వారం

ఈ రహదారి నిర్మాణం వల్ల పలు ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలకు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుంది. వాటిలో ముఖ్యమైనవి

భద్రాచలం శ్రీ సీతారాముల దేవాలయం

బొగత జలపాతం

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర

రామప్ప దేవాలయం (యునెస్కో గుర్తింపు పొందిన)

లక్నవరం సరస్సు

ఈ ప్రాంతాలను కలిపి ఒక ఆధ్యాత్మిక ప్యాకేజీగా అభివృద్ధి చేస్తే పర్యాటక రంగం, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ రెండూ పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.



ములుగు జిల్లాకు మరో గౌరవం – సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ

ములుగు జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పాతిపత్రం ప్రకారం సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ కోసం రూ.1000 కోట్ల నిధులు మంజూరయ్యాయి. దీనికి రాష్ట్ర ప్రభుత్వం వందలాది ఎకరాల భూమిని కేటాయించడంపై ప్రజలు హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తున్నారు. ఇది ములుగు జిల్లాను విద్యారంగంలో గర్వకారణంగా నిలిపే ప్రాజెక్టుగా పేర్కొన్నారు.

రాష్ట్ర నాయకుల పాత్ర అపూర్వం

ఈ ప్రాజెక్టుల అమలుకు సహకరించిన రాష్ట్ర నేతలైన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వీరికి పిట్టా శ్రీనివాసరెడ్డి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

# హామీలన్నీ అమలు చేస్తాం: కందుల

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మార్కాపురం : గత వైసిపి ప్రభుత్వమే కాదు.. తమ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చబోతోందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల అమలు కోసం క్యాలెండర్ రూపొందిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో 'మహానాడు' స్థానిక శు భం కళ్యాణ మండపంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ క్యాడర్ నిరుత్సాహపడాల్సిన పనిలేద న్నారు. ఈ పాటికే పింఛను పెంపు జరిగిందన్నారు. వంటగ్యాస్ ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలో తల్లికి వంద నం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలులోకి వస్తాయ న్నారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ



సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలు అమలు చేసేం దుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రారంభించిందని ఎద్దేవా చేశారు. ఆ ప్రాజెక్టును సిఎం హోదాలో చంద్రబాబు పూర్తి చేస్తారని, ఈ ప్రాంత ప్రజల దాహార్తి తీర్చడంతో పాటు సాగునీరు అందిస్తారని అన్నారు.

# మార్క్ ఫెడ్ ద్వారా నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేయాలి

బాపట్ల :**నివాస్ న్యూస్ ప్రతినిధి** మార్క్ ఫైడ్ ద్వారా నల్లబర్లీ కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు. టూబాకో బోర్డు చైర్మన్ సిహెచ్.యశ్వంత్ తో ఎమ్మెల్యే ఏలూరి మంగళవారం భేటీ అయ్యారు. నల్లబర్లీ పొగాకును కంపెనీలు కొనుగోలు చేయకపోవడంపై ఎమ్మెల్యే ఏలూరి ఇటీవల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో భేటీ నిర్వహించి పొగాకు కంపెనీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

## పెంచిన మెట్రో చార్జీలను సవరించిన హైదరాబాద్ మెట్రో సంస్థ



హైదరాబాద్ నివాస్ న్యూస్ 20

ఇటీవల పెంచిన హైదరాబాద్ మెట్రో చార్జీలను 10% తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన మెట్రో సంస్థ తగ్గిన చార్జీలు మే 24వ తేదీ నుండి అమలులోకి రానున్నట్లు ప్రకటించిన మెట్రో రైలు సంస్థ.

## వేములవాడకు పోటెత్తిన భక్తులు స్వామి వారి దర్శనానికి ఐదు గంటల టైం




వేములవాడ నివాస్ న్యూస్ మే 20

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. తెలంగాణతో పాటు ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి ఆదివారం రాత్రే వేములవాడకు చేరుకున్న భక్తులు సోమవారం ఉదయం ఆలయ ధర్మగుండంలో స్నానమాచరించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో స్వామి వారి దర్శనానికి ఐదు గంటలు పట్టిందని భక్తులు తెలిపారు. స్వామి వారి ప్రసాదం కౌంటర్, కోడె టికెట్ కౌంటర్లు భక్తులతో నిండిపోయాయి. రద్దీ కారణంగా గర్భగుడి దర్శనం నిలిపివేసి లఘుదర్శనం అమలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం కోడెలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్‌లో ఉన్న ఓ భక్తుడికి ఫిట్స్ రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ సతీశ్ మరికొందరు భక్తులు అతడిని హాస్పిటల్‌కు తరలించారు. సోమవారం ఒక్కరోజే సుమారు 80 వేల మంది స్వామివారిని దర్శించుకున్నట్లు ఆఫీసర్లు తెలిపారు.


## చురుగ్గా నైరుతి రుతుపవనాలు ముందుగానే తొలకరి




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 20

విశాఖదేశవ్యాప్తంగా ఈ ఏడాది వర్షాలు ముందుగానే పలకరించనున్నాయి. ఐదు రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) స్పష్టం చేసింది. దక్షిణ, మధ్య, ఈశాన్య బంగాళాఖాతంలో విస్తరించిన రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నట్లు ఐఎండీ తెలిపింది. మే 25వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో వచ్చే వారం రోజులు వర్షాలు ఉధృతి కొనసాగే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పేర్కొంది. కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలు, వైఎస్సార్, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 55 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. నిన్న(సోమవారం) రేపల్లెలో 9 సెం.మీ వర్షపాతం నమోదైంది.

## ఐఏఎస్ అధికారులకు తెలంగాణ సీఎస్ హెచ్చరిక



GOVERNMENT OF TELANGANA
GENERAL ADMINISTRATION (SPL.C) DEPARTMENT

*Memo. No.133/Spl.C/A2/2025-1.* *Dated : 20/05/2025*

Sub:- GAD – AIS – Indulging in acts unbecoming of a Member of the Service in public meetings and gatherings – Instructions - Issued.

-o0o-

In recent times, several instances have come to the notice of the Government where All India Services officers are indulging in acts and gestures unbecoming of a Member of the Service in public meetings and gatherings. Such acts and gestures in public reflect poorly on All India Services Officers and impact the image of the service undermining the public's faith in the individual's ability to serve.

2. Rule 3(1) of the AIS (Conduct) Rules, 1968, stipulates that every Member of Service shall at all times maintain absolute integrity and devotion to duty and shall do nothing which is unbecoming of a Member of the Service.

3. All India Services officers are expected to maintain a high level of professionalism, integrity, and decorum, both in their official capacity and in public interactions to uphold the trust and confidence of the public they serve.

4. Henceforth, All India Services officers shall refrain from indulging in acts and gestures which are unbecoming of a Member of the Service in public meetings and gatherings. Any Member of Service, who is violating the above instructions, is liable for disciplinary action.

K.RAMAKRISHNA RAO,
CHIEF SECRETARY TO GOVERNMENT

To
All IAS Officers.
The Director General of Police (HoPF), Telangana, Hyderabad (with a request to bring to the notice of all IPS Officers).
The Principal Chief Conservator of Forests (HoPF), Telangana, Hyderabad (with a request to bring to the notice of all IFS Officers).


//FORWARDED::BY ORDER//

SECTION OFFICER

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 20

ప్రజా సమావేశాల్లో అనుచిత ప్రవర్తన మానుకోవాలి అధికారుల ప్రవర్తనతో ప్రజల్లో నమ్మకం తగ్గుతుంది 1968 IAS నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అనుచిత ప్రవర్తనపై క్రమశిక్షణ చర్యలు తప్పవు

## అత్యంత వైభవంగా కోదండ రామాలయంలో 40 రోజుకు చేరిన హనుమాన్ చాలీసా పారాయణం వేడుకలు



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరావతి శ్రీ కోదండ రామాలయం దేవస్థానములో హనుమాన్ జయంతి సందర్భంగా 41 రోజు మన దేశం మన రాష్ట్రం మన గ్రామం ప్రజలు సుభిక్షంగా ఉండాలని హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్నాము ఈరోజు 40 వ రోజు మంగళవారం తమలపాకులు స్వామినిమందార పూలతో మల్లెపూలు తో అమ్మవారికి విశేషాలంకరణ చేసి మణిద్వీప వర్ణన లక్ష్మీ అష్టోత్తర శతనామము హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగినది ఈ కార్యక్రమం అమరావతి ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పారేపల్లి పుష్పలత ఆధ్వర్యంలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం ప్రతిరోజు భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయంగా పూజ పూర్తయిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు

## నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాల్సిందే - కేంద్ర కార్మిక సంఘాలు




అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 20 :కార్మికుల మెడకు ఉరితాడైన నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీసం 26,000 చెల్లించాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేసి రెగ్యులరైజేషన్ చేయాలని, అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మిల్, యనిమేటర్లు వంటి స్కీం వర్కర్ల అందరిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, రైతుల పంటల గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు వేతనం 600 చెల్లించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు సిఐటియు ఏఐటియుసి వ్యవసాయకార్మిక సంఘం రైతుసంఘం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో అమలాపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి గడియారం స్తంభం వరకు ర్యాలీగా వచ్చి గడియార స్తంభం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ ,వ్యవసాయ కార్మిక సంఘంరాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు, దుర్గా ప్రసాద్ ,నూకల బలరామ్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కొడులు పరిశ్రమల యాజమాన్యాలకు, కార్పొరేట్లకు,మోడీ ప్రియ మిత్రులకు లాభదాయకమని, దేశంలో కష్టించి పనిచేసే 90 శాతం మంది ప్రజాలైన కార్మిక వర్గానికి, ఉద్యోగులకు, అసంఘటితరంగ కార్మికులకు ఉరితాడు వంటివని విమర్శించారు. ఇవి అమలులోకి వస్తే ఇప్పటి వరకు కార్మికుల హక్కులైన పర్మినెంట్, బోనస్, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటీ, ప్రమాద నష్టపరిహార చెల్లింపు, సమాన పనికి సమాన వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రద్దు చేయడబతాయని తెలిపారు. బ్రిటిష్ పాలన రోజులో బానిసబ్రతుకులు తిరిగి రాబోతున్నాయని కార్మిక వర్గాన్ని హెచ్చరించారు. కావున కేంద్రంలో ఉన్న 11 కార్మిక సంఘాలు ఉమ్మడిగా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేసి ఈ నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయించుకోవాలని ఉద్యోగులకు కార్మికులకు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా కార్మికులకు లభించిన హక్కులను సైతం రద్దు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భీర ఎస్తేరురాణి మలకా సుభాషిణి జి దైవకృప పి శివ పీతల రామచంద్రరావు మోకా శ్రీను వి మోహన్ రావు సతీష్ పార్వతి బండి వెంకటలక్ష్మి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు

## ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల బిజెపి సంఘీభావం




అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 20 :భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ విజయవంతం సంఘీభావంగా నిర్వహించిన తిరంగా యాత్రను పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం ముక్తేశ్వరం సెంటర్ లో మంగళవారం సాయంత్రం బీజేపీ మండల అధ్యక్షులు కుడుపూడి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముక్తేశ్వరం మండల కార్యాలయం నుంచి నుంచి ముక్తేశ్వరం సెంటర్ నాలుగు రోడ్ల జంక్షన్ వరకు తిరంగా యాత్ర భారీగా సాగింది. ఈ సందర్భంగా భారత్ మాతాకీ జై, భారత్ జిందాబాద్ వంటి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భారీ త్రివర్ణ పతాకం తో ర్యాలీ నిర్వహించారు. మహిళలు కూడా ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజీ వేమా, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి వెంకటేశ్వరరావు, పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ చీకురుమెల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారత సైనికుల స్ఫూర్తిని కొనియాడారు. ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పారన్నారు. భారత సైనికులకు భారత దేశం యావత్తు అండగా నిలిచారని అన్నారు. ఉగ్రవాదం అంతమే మన పంతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి పాలెం సర్పంచ్ సలాది బుచ్చిరాజు, జనసేన నాయకులు తోలేటి ఉమా, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త మద్దా చంటిబాబు, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి ఆకుమర్తి బేబీ రాణి, సీనియర్ నాయకులు చీకురుమెల్లి శ్రీనివాసరావు, యనమదల వెంకటరమణ, కనకరాజు, కుమార్, రాజేష్, డ్వాక్రా మహిళలు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అయినవిల్లి లంకలో సీతారామచంద్ర స్వామి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





అయినవిల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి : మండలంలోని అయినవిల్లి లంక శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆవిర్భవ శతాబ్ది మహోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పి. గన్నవరం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు అంబాజీపేటసొసైటీ మాజీ అధ్యక్షులు గణపతి వీరరాఘవులు క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సైయాపు రాజు సత్యనారాయణ రాజు అయినవిల్లి తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్ చిట్టూరి వీర వెంకట సత్యనారాయణ మూర్తి(చౌదరి)సలాదిపుల్లయ్యనాయుడు దామిశెట్టి సత్తిబాబు మేడిశెట్టి అంజిబాబు పాల్గున్నారు.

## త్యాగాలు చేసిన వారికి సాముచిత స్థానం

### నియోజకవర్గ మినీ మహానాడులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ

### ఆచంటలో మినీ మహానాడు విజయవంతం






నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ/ ఆచంట మే 19: పార్టీకి త్యాగాలు చేసిన వారిని గుర్తించి భవిష్యత్తులో వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని మాజీ మంత్రి, ఆచంటఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట నియోజకవర్గం టిడిపి మినీ మహానాడు కార్యక్రమం స్థానిక కమ్మ సంఘం కళ్యాణ మండపంలోమంగళవారం జరిగింది. జోరున వర్షం పడుతున్ననియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి అభిమానులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మహానాడుకు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ కష్టపడిన వారికి గుర్తింపు నిస్తుందని రాబోయే కాలంలో యువతకు మరింత ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. గత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అరాచకం కొనసాగితే తమ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, జే బ్రాండ్స్ ద్వారా ఖజానాను లూటీ చేశారని దీనిపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని అన్నారు. రాష్ట్రం ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడ ఆపకుండాకొనసాగిస్తుందని త్వరలోనే విద్యార్థులకు తల్లికి వందనం. ఇటు రైతులకు భరోసా సాయం అందించడానికి అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. అర్హులైన వారికి ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయటమే కాకుండా వారికి ఇల్లు కట్టించే బాధ్యతను కూడా తమ ప్రభుత్వం తీసుకుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమినేతలు పూర్తి అవగాహనతో కలిసి ముందుకు వెళుతున్నారని అన్నారు. త్వరలో జరగనున్న రాష్ట్ర మహానాడు ను కూడా విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పితాని పిలుపు నిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని వారి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు ఎల్లప్పుడూ అండగా ఉన్నారని అన్నారు. మహానాడులో ఆపరేషన్ సింధూర్లో విజయం సాధించిన జవాన్లకు అభినందనలు తెలిపారు అదే విధంగా వీరమరణం పొందిన సైనికులకునివాళులర్పించారు. సభలో పాలు తీర్మానాలను ప్రవేశపెట్టి వాటిని ఆమోదించారు. ఎమ్మెల్యే పితాని వేదికపై నియోజకవర్గంలోని గ్రామస్థాయి కమిటీలను ప్రకటించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు రుద్రరాజువెంకటరామరాజు, ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి, కేత మీరయ్య తమ్మినీడి ప్రసాద్, బడేటి బ్రహ్మాజీ, నక్క శ్యామల సోని తమనంపూడి శ్రీనివాసరెడ్డి, వెలగల బుల్లి రామిరెడ్డి, చింతపల్లి రామకృష్ణ వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్ గణపతినీడి రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## మైలవరంలో మిన్నంటిన మినీ మహానాడు వేడుకలు



మైలవరం :నివాస్ న్యూస్ ప్రతినిధి తెలుగుదేశం పార్టీకి పునాది, బలం, శక్తి కార్యకర్తలేరని, దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సమగ్రాభివృద్ధి, పేదల అభ్యున్నతితో పాటు కార్యకర్తల సంక్షేమానికి కూడా టీడీపీ పెద్దపీట వేస్తుందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గంలో మినీ మహానాడు వేడుకలు మంగళవారం మిన్నంటాయి. మైలవరం పట్టణం పసుపుమయమైంది. ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు టీడీపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి వసంత వెంకట కృష్ణప్రసాదు గారు ప్రారంభించారు. మైలవరం ప్రధాన సెంటర్లో ముందుగా అన్న ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు స్థానిక నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతించారు. అన్న ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి మినీ మహానాడు కార్యక్రమం ప్రారంభించారు. తొలుత మృతి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెహల్గామ్ఉగ్రదాడి ఘటనలో మృతి చెందిన వారికి, యుద్ధంలో అమరులైన సైనిక వీరుల సేవలు స్మృతిస్తూ, మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే అధికారంలోకి వచ్చిన పార్టీ తెలుగుదేశం అన్నారు. అన్న ఎన్టీఆర్ తెలుగుజాతి ప్రజల ఆత్మగౌరవ పరిరక్షణకు, పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే ధృఢ సంకల్పంతో టీడీపీని స్థాపించారన్నారు. టీడీపీ వ్యవస్థాపక సభ్యుల్లో తన తండ్రి మాజీ హెూంమంత్రి వర్యులు వసంత నాగేశ్వరరావు కూడా ఒకరని అన్నారు. మైలవరం నియోజకవర్గంలో ఎంతో మంది పాలకులు తెలుగుదేశం పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలకు పునాది వేసింది అన్న ఎన్టీఆర్ ని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ గారి స్ఫూర్తితో పార్టీ పటిష్టం కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానన్నారు. తనకు ఎలాంటి గ్రూపులు, వర్గాలు లేవన్నారు. గ్రామాల్లో ఆధిపత్యపోరును విడనాడాలన్నారు. పార్టీకి నష్టం చేకూర్చే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించనన్నారు. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో పని చేయాలన్నారు. అందరూ ఒకే తాటిపై ఉంటూ ఐకమత్యంతో పార్టీ పునః నిర్మాణం కోసం బాధ్యతాయుతంగా పనిచేద్దామన్నారు. ప్రజా సేవలో పునరంకితం అవుదామన్నారు. 2024 ఎన్నికల్లో 164 సీట్లతో 93 శాతం స్ట్రయిక్ రేట్ తో పార్టీ ఘన విజయం సాధించిందన్నారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఆలోచిస్తుంటే, జగన్ మాత్రం రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకోవాలా అనే ఆలోచనతోనే పరిపాలన కొనసాగించాడన్నారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన మద్యం కుంభకోణమే ఇందుకు ప్రధాన నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఇసుక, మద్యం పాలసీ దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. జె బ్రాండ్ మద్యంతో నాసిరకం మద్యాన్ని అంటగట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారన్నారు. సిట్ విచారణలో మద్యం కుంభకోణం వాస్తవాలు వెలుగుచూస్తున్నాయని ఇది రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలిసిన నగ్నసత్యం అన్నారు. దీనికి కూడా జగన్మోహన్ రెడ్డి రాజకీయ రంగు పులుముతున్నారని విమర్శించారు. ప్రజావేదిక కూల్చివేత నుంచి జగన్ విధ్వంసం ఆరంభమైందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అక్రమాలను ఎటువంటి పరిస్థితుల్లో సహించదన్నారు. నీతి, నిజాయితీ క్రమశిక్షణకు మారుపేరైన మంత్రి నారా లోకేష్ తాత ఎన్టీఆర్, తండ్రి సీఎం చంద్రబాబు నాయుడు లక్షణాలను పుణికి పుచ్చుకొని అక్రమార్కుల పాలిట సింహస్వప్నంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. 2029లో కూడా పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కృషి చేయాలన్నారు. త్వరలో నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందన్నారు. మహిళలకు కూడా 33 శాతం రిజర్వేషన్లు సార్వత్రిక ఎన్నికల్లో అమలు చేస్తారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. ఇదే జైత్రయాత్రను స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కొనసాగిద్దామన్నారు. గత ఏడాది బుడమేరుకు సంభవించిన ఆకస్మిక వరదల వల్ల మైలవరం నియోజకవర్గంలోని బుడమేరు, కోతుల వాగు, పులి వాగు చెరువులకు చాలా చోట్ల గండ్లు పడ్డాయన్నారు. దీనికి సంబంధించి మరమ్మతులకు రూ.43 కోట్ల అంచనాలతో నిధులు మంజూరు చేయాలని ఇప్పటికే సీఎం చంద్రబాబుకి, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలను స్వయంగా అందజేశానని, ఏపీ అసెంబ్లీలో కూడా ఈ సమస్యపై ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి సంబంధించి అత్యవసర ప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. నిధులు మంజూరు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మెగా రక్తదాన శిబిరం





పొన్నూరు:నివాస్ న్యూస్ ప్రతినిధిజూనియర్ ఎన్టీఆర్ 42వపుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని పొన్నూరు లోని మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణంలోని ఆచార్య ఎన్జీ రంగా గారి విగ్రహం దగ్గర ఏర్పాటు చేయటం జరిగింది ఈ రక్తదాన శిబిరంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ మరియు పలువురు రక్తదాతలు రక్తదానం చేయడం జరిగింది సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ ఈరోజు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి మన పొన్నూరు వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు నాతో పాటు మా సంస్థ సభ్యులు రక్తదానం చేయటం నాకు చాలా ఆనందంగా ఉంది అలానే ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ దగ్గర అన్నదాన కార్యక్రమం కూడా చేయడం జరిగింది మేము చేసే కార్యక్రమాలకు కుల మత రాజకీయాలకు అతీతంగానే ఉ ంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ సభ్యులు గోలమూడిపాడు శివ చిలకపాటి సింహాద్రి సంస్థ ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త పెండ్యాల ను అభినందించిన బైరెడ్డి, దారపనేని

పామూరు .నివాస్ న్యూస్ ప్రతినిధి నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని భక్తులు ఇలవేల్పుగా భావించి మొక్కులు తీర్చుకుంటుంటారు. అటువంటి వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులందరికీ నిత్యం దర్శనం చేసుకునేందుకు ఎన్నో వ్యయ ప్రయాసాలతో దేవస్థానాన్ని నిర్మించిన ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ రావు ను దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి లు అభినందించారు. వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో దేవస్థానంలో శుభకార్యాలు జరుపుకునేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారని పెండ్యాల సూర్యనారాయణరావును



కొనియాడారు. దేవస్థానం ప్రధాన అర్చకులు బైరెడ్డి, దారపనేని లకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# చేబ్రోలులో తిరంగా యాత్ర






నివాస్ న్యూస్ ప్రతినిధి చేబ్రోలు: భారతదేశ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారతదేశ సైనికులకు సంఘీభావమగా కూటమి నాయకుల, ప్రజల, మాజీ సైనికుల తిరంగా యాత్ర గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో నిర్వహించి యుద్ధంలో పోరాడి ప్రాణాలు అర్పించిన దేశ సైనికులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైలా వెంకటరామరాజు చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మినారాయణ,బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నారిశెట్టి శ్రీరామచంద్ర మూర్తి,చేబ్రోలు మండల తహసీల్దార్,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిద్దేశ్వర అలుగు రాయలసీమ వెలుగు

## సిద్దేశ్వరం పోస్టర్ ఆవిష్కరణ రాయలసీమ ప్రజాసంఘాల ఐక్యవేదిక



ఎమ్మిగనూరు.నివాస్ న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు లోనే పెన్షనర్ల కార్యాలయంలో రాయలసీమ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిద్దేశ్వరం అలకు రాయలసీమ వెలుగు పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు కన్వీనర్ టీచర్ నాగన్న ఏనుగు బాల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మే 31 న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9వ వార్షికోత్సవమును భారీ ఎత్తున జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు అలాగే కూటమి ప్రభుత్వం రాయలసీమకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని వారు పిలుపునిచ్చారు ముఖ్యంగా ముఖ్యంగా కృష్ణానది యాజమాన్యం కర్నూల్ లో ఏర్పాటు చేయాలని అమరావతిని ఫ్రీ జోన్ చేయాలని విభజన చట్టంలో ఉన్న రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కడప ఉక్కుని సాధించాలని వారు పిలుపునిచ్చారు మరి ముఖ్యంగా రాయలసీమలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను ఆర్డీఎస్ వేదవతి గుండ్రేవులను వెంటనే చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు కృష్ణ రఘు కాజా వివిధ ప్రజాసంఘాల నాయకులు కాశీ విశ్వనాథరెడ్డి రామకృష్ణారెడ్డి సత్యనారాయణరెడ్డి స్వామి దాసు నరసప్ప బతకన్న అమ్రేష్ తదితరులు పాల్గొన్నారు

# పిట్ట గోడ ఎక్కిన మస్త్ మస్త్ జవానీ



మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. అందానికి అందం ప్రతిభతో యువతరం హృదయాలను గెలుచుకున్న బ్యూటీ అనన్య పాండే. బాలీవుడ్ లో నటవారసురాలిగా ఆరంగేట్రం చేసినా ఒక్కో సినిమాతో నటిగా పరిణతి చెందుతూ ఇప్పుడు సౌత్ లోను ఫాలోవర్స్ ని సంపాదించుకుంది. దేవరకొండ సరసన పాన్ ఇండియన్ మూవీ ఫ్లాపైనా కానీ, అనన్యకు క్రేజ్ తగ్గలేదు. సౌత్ నుంచి ఈ బ్యూటీని మరిన్ని ఆఫర్లు వరించనున్నాయి.. కానీ దానికి కొంత సమయం పట్టొచ్చు. మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. ఏడాది ప్రచారానికి కోటి పైగా అందుకుంటోందని సమాచారం. ఇప్పుడు అలాంటి ఒక బ్రాండ్ ప్రచారంలో భాగంగా పిట్టగోడ ఎక్కి ఫోజులిచ్చింది. టైట్ ట్రాక్ ధరించి పిట్టగోడపై ఈ సన్నజాజి ఇచ్చిన ఫోజ్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అనన్య ఫ్యాన్స్ ఈ ఫోటోగ్రాఫ్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. అయ్యేదెప్పుడు బాస్! బ్రింజాల్ ట్రాక్ లో అనన్య ఒంపు సొంపులు ఒక రేంజులో ఎలివేట్ అయ్యాయంటే బోయ్స్ కితాబిచ్చేస్తున్నారు. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇటీవలే విడుదలైన కేసరి చాప్టర్ 2లో అనన్య పాండే నటనకు మంచి పేరొచ్చింది. బ్రిటీషర్ల పాలనలో జలియన్ వాలాబాగ్ దురంతం అనంతరం జరిగిన కోర్ట్ రూమ్ సన్నివేశాల్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారని ప్రశంసలు కురుస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ ఈ సినిమాని వీక్షించి ఇప్పుడు రివ్యూ ఇవ్వడం ఆసక్తి ని కలిగిస్తోంది. అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషించారు.

# థై స్లిట్ గౌనులో నటి -క్లూజివ్ భంగిమ


మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. కానీ రూహీ మోడలింగ్ లో రాణించినంతగా సినిమాలతో రాణించలేదన్నది వాస్తవం. కింగ్ ఫిషర్ క్యాలెండర్ గర్ల్ గా ఫోటోషూట్లతో పాపులరైన రూహీ, ఆ తర్వాత బాలీవుడ్ లో మాధుర్ భండార్కర్ అటుపై వరస చిత్రాల్లో నటించింది. కానీ ఏవీ ఆశించిన సక్సెస్ ని ఇవ్వలేదు. .అయ్యేదెప్పుడు బాస్! చాలా కాలం తర్వాత టాలీవుడ్ లో మోసగాడు చిత్రంతో అడుగుపెట్టింది. రూహీ ఇప్పటికీ హిందీ, తెలుగు చిత్రాల్లో నటించాలని కలలు కంటోంది. కానీ ఆశించిన అవకాశాలేవీ వరించలేదు. రూహీ వెబ్ సిరీస్ లు, మ్యూజిక్ ఆల్బమ్స్ లోను నటించింది. కానీ ఇటీవల ఈ అవకాశాలు కూడా లేవు. ప్రస్తుతానికి మోడలింగ్ అసైన్ మెంట్స్ తో కాలం నెట్టుకొస్తున్న ఈ బ్యూటీ ఇన్ స్టా అభిమానులకు నిరంతర ట్రీట్ ని కొనసాగిస్తోంది. తాజాగా రూహీ రెడ్ హాలి లుక్ ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. థై స్లిట్ ఫ్రాక్ లో రూహీ



రకరకాల భంగిమల్లో చెలరేగిపోయింది. తాజా ఫోటోషూట్ లో ఎక్స్ క్లూజివ్ థై స్లిట్ ఎలివేషన్ కి చెందిన ఫోటోగ్రాఫ్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. అందాల రూహీ ఈ భంగిమలో చాలా హాలి గా, స్పెషల్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. రూహీ 2023లో సోషల్ కరెన్సీ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్ట్ గురించిన ఎలాంటి సమాచారం రాలేదు.

# కథ విన్నప్పుడే ఆ విషయం ఫిక్సయ్యా

అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ శ్రీనిధి శెట్టి. కెజిఎఫ్1, కెజిఎఫ్2 సినిమాలతో మంచి ఫాలోయింగ్ సంపాదించిన శ్రీనిధి ఇప్పుడు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో శ్రీనిధి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో శ్రీనిధి మీడియాతో మాట్లాడి పలు విషయాలను షేర్ చేసుకుంది. .అయ్యేదెప్పుడు బాస్! కెజిఎఫ్, కెజిఎఫ్2, ఇప్పుడు హిట్3 మూడూ సినిమాలూ హింసతో కూడుకున్నవేనని, కానీ తాను మాత్రం చాలా సాఫ్ట్ అని, వయొలెన్స్ ను తాను వద్దనుకున్నా, వయొలెన్స్ తనను వద్దనుకోవడం లేదని, అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని,



అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. ఈ సినిమా కథ విన్నప్పుడే యాక్షన్ సినిమా అని అర్థమైందని, అప్పుడే ఈ సినిమాకు ఏ సర్టిఫికేట్ వస్తుందని అర్థమైందని, ఈ విషయంలో నానితో ఏ సర్టిఫికేట్ మూవీ చేయడానికి నీకు 16 ఏళ్లు పట్టింది కానీ నేను నాలుగో సినిమాతోనే ఈ ఫీట్ ను సాధించానని చెప్తుంటానని శ్రీనిధి తెలిపింది.

## నివాస్ న్యూస్ సినిమా

# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.